నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 16



- భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ అధినేత..
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే అరూరి రమేశ్
- పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపు
- గులాబీ శ్రేణుల్లో జోష్
- ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

IV

# 27న సీఎం కేసీఆర్ రాక

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈనెల 27న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. ఈ మేరకు సభా స్థలాన్ని ఎమ్మెల్యే అరూరి రమేశ్ శుక్రవారం పరిశీలించారు. కాజీపేట-ఉర్సు బైపాస్ రోడ్డులోని భట్టుపల్లిలో సభ నిర్వహణకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండడంతో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో రెండో సారి సభకు జననేత వస్తుండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. మరోవైపు ప్రచారంలో బీఆర్ఎస్ జోరు పెంచింది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోతున్నది.

- వరంగల్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్



పోచమ్మమైదాన్ : కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న మహిళా కార్యకర్తకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

## నిరుపేదల అభివృద్ధే లక్ష్యం

- దళితులందరికీ 'దళితబంధు' అందిస్తాం
- 'తూర్పు'లో వేగంగా అభివృద్ధి : ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో దళిత కుటుంబాల చేరిక
- ఆర్ఎంపీ, పీఎంపీల మద్దతును అదృష్టంగా భావిస్తున్న

3

## అన్ని వర్గాలను ఆకట్టుకునేలా మ్యానిఫెస్టో

- ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్న సంక్షేమ పథకాలు..
- మరోసారి ఆశీర్వదిస్తే డివిజన్ రూపురేఖలు మారుస్తా
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

3



నర్సంపేట రూరల్ : ఇటుకాలపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

3

- దేశానికి, రాష్ట్రానికి ఆ పార్టీ చేసింది ఏమీ లేదు
- అభివృద్ధిలో దేశానికే తెలంగాణ ఆదర్శం.. దేశంలో నంబర్ వన్ సీఎం కేసీఆర్
- దుబాయిని మించి హైదరాబాద్ అభివృద్ధి : హోం మంత్రి మహమూద్ అలీ
- నిస్సహాయ స్థితిలో హస్తం పార్టీ అభ్యర్థులు
- కాంగ్రెస్ సభలకు ప్రజాదరణ శూన్యం : చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

12

# కాంగ్రెస్‌లో అందరూ సీఎం అభ్యర్థులే..

### ప్రజల గోస వారికి పట్టదు..

### ముఖ్యమంత్రి పీఠం కోసం కొట్లాటే వారికి ముఖ్యం



బాలసముద్రం బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న హోం మంత్రి మహమూద్ అలీ పక్కన చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

'కాంగ్రెస్ పార్టీలో అందరూ సీఎం అభ్యర్థులే.. ముఖ్యమంత్రి పీఠం కోసం కొట్లాటే తప్ప ప్రజల గోస మాత్రం వారికి పట్టదు.. దేశానికి, రాష్ట్రానికి ఆ పార్టీ చేసింది ఏమీ లేదు.' అని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ ధ్వజమెత్తారు. శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే నంబర్ వన్ సీఎం కేసీఆర్ అని, అభివృద్ధిలో తెలంగాణను తొమ్మిదేళ్లలోనే దేశానికే ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. చీఫ్ విప్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర అధిష్టానం తీరుతో ఆ పార్టీలో టికెట్ ఆశిస్తున్న నాయకులు ఎటూ పాలుపోక నిస్సహాయ స్థితిలో ఉన్నారని, కాంగ్రెస్ సభలకు ప్రజల ఆదరణ శూన్యమని ఎద్దేవా చేశారు.

- హనుమకొండ, అక్టోబర్ 20

